# మారని మనుషులు



**-నందం రామారావు**

**ఇవేళ కానిస్టేబుల్ కాంతారావు చాలా కోపంగా వున్నాడు. కనిపించిన వారినందర్నీ తీసుకెళ్ళి చీకటి కొట్లో పడేసి ఇష్టమొచ్చినట్లు బాదెయ్యాలని వుంది!**

కాంతారావు కోపానికి కారణం మాత్రం చాలా పెద్దది.

రాత్రి డ్యూటీ దిగి వస్తుంటే సబ్ఇన్‌స్పెక్టర్ కాంతారావుని పిలిచి—"అరేయ్! కేసులు బొత్తిగా లేవురా. నెలాఖరొస్తోందిగదా కాసిని కేసులు పట్రా" అన్నాడు.

కాంతారావు తలూపి, సెల్యూట్‌చేసిఇవతల కొచ్చి—"దొంగనాకొడుకు. కేసులట కేసులు" అంటూ తిట్టుకున్నాడు.

'తెల్లారినీయ్! కేసులు ఎన్నైనా పట్టుకోవచ్చు' అని కాంతారావు ధైర్యంగా అనుకున్నాడు.

తెల్లారింది.

మధ్యాహ్నం అయింది.

సాయంత్రం కూడ కావస్తోంది!

కానీ, ఒక్క కేసు. ఒక్కటంటే ఒక్క కేసు కూడా దొరకలేదు.

అంటే—

ఊళ్ళోవున్న జనాభా అంతా మంచివాళ్ళయిపోయి, అంతా శ్రీరామచంద్ర ప్రభువులే అయిపోయారనుకుంటే అది చాలా పొరపాటవుతుంది!

నెలనెలా మామూళ్ళు ఇచ్చేవాళ్ళ దగ్గరకెళ్ళి, వాళ్ళను పట్టుకుని కేసులు పెడితే మామూళ్ళు రావు. మరి ఎవరిని పట్టుకోవాలి?

ఇక మిగిలిన జనాభా నుంచి ఎవరినో ఒకరిని పట్టుకోవాలి.

ఊరంతా తిరిగాడు కాంతారావు కేసుల కోసం. పట్నం బస్సుమీద ఓవర్ లోడ్ కేసు బనా

ఆంధ్రజ్యోతి వారపత్రిక 16-2-96

ఏ రంగంలోనైనా తొలి అవకాశంతోనే సంచలనం సృష్టించేవారు చాలా అరుదు. అందాలు రంగరించుకొని దివి నుండి భువికి దిగిన అప్సర ఐశ్వర్యారాయ్ ఇప్పుడు 'ఆనందం' చిత్రంలో నటిస్తోంది.

ఐశ్వర్యారాయ్‌ని మరింత అందంగా చూపడానికి ఆమె కాస్ట్యూమ్‌ల డిజైనింగ్ సుహాసిని తయారుచేస్తోంది.

— మానస



యిద్దామనుకున్నాడు. ఆగమని చెయ్యెత్తాడో లేదో ముందు సీటులో సబ్‌ఇన్‌స్పెక్టర్ కనబడ్డాడు. అంతే. అదే చేతిని సెల్యూట్ క్రిందకి మార్చి బస్సుని పోనిచ్చాడు.

ఎంత తిరిగినా ఒక్క కేసు కూడా దొరకలేదు.

ఈ రోజు ఎవరూ ఎటువంటి తప్పు చేయలేదంటే నమ్మలేక పోతున్నాడు. అలా అని 'అంతా ఖర్మ' అని సరిపెట్టుకోలేక పోయాడు.

కేసులు తెమ్మన్న సబ్‌ఇన్‌స్పెక్టర్‌నీ, తప్పులు చేయని ప్రజలను కసిదీరా తిట్టుకున్నాడు కాంతారావు.

ఊరంతా తిరిగి తిరిగి చివరకు ఊరి చివరనున్న పాడుపడిన సత్రం దగ్గరకు వచ్చాడు. ఎందుకొచ్చాడు?

కాస్త గొంతు తడుపుకుందామని.

రాత్రి నిద్ర లేదు. ప్రొద్దుట నుంచి తిరిగి తిరిగి అలిసిపోయాడు.

ఒక్క కేసు కూడా బుక్ చేయలేక పోయాడు. అంచేత వీటన్నింటినీ మరచిపోదామని, ఓ క్వార్టర్ 'విస్కీ' తాగాలని వచ్చాడు. అసలే మద్యపాన నిషేధం. తాగినవారినీ, దొంగతనంగా అమ్ముతున్న వారిని పట్టుకోవలసిన తనే పబ్లిగ్గా తాగితే ఎలా? అందుకే ఈ సత్రం దగ్గరకొచ్చాడు. ఇక్కడయితే ఎవరూ వుండరు.

కాంతారావు సత్రంలోపలికి తొంగిచూస్తూ టార్చిలైటు వేశాడు.

ఎవరూ కనబడలేదు.

అసలే చలికాలం. దానికితోడు ఎన్నడూ లేనిది ఈ సమయంలో ఉరుములూ, మెరుపులూ, మేఘాలు— వీటివలన తొందరగా చీకటిపడింది.

మరోసారి కాంతారావు టార్చి సత్రం మూలలను వెదికింది.

తను వచ్చిన పని కానీయొచ్చనుకున్నాడు. గబగబా రెండు విస్కీ చుక్కలు నోట్లో పోసుకోవాలనుకున్నాడు.

ఇంతలో అలికిడయింది—కాంతారావు అటూ ఇటూ పరికించి చూడగా ఒక మూల చలికి వణుకుతూ కూర్చున్న ఓ మనిషి హత్య కేసులోని ముద్దాయిలా కన్పించాడు.

“ఎవరు నువ్వు” అని గద్దించాడు కాంతారావు.

“నా పేరు సింహాచలం బావయ్యా! రిచ్చా లాక్కుంటానయ్యా” అన్నాడు.

“ఇక్కడేం చేస్తున్నావు?”

“ఏం లేదు బాబా. కాస్తంత కునుకు తీద్దామని వచ్చా!”

“నీకు ఇల్లూ వాకిలీ లేదా?” చిరాగ్గా అన్నాడు కాంతారావు.

“ఉంది బాబూ...” నసిగాడు సింహాచలం.

“సరిగ్గా చెప్పు” గద్దించి అడిగాడు.

కాంతారావు కేకకి భయపడిపోయాడు సింహాచలం. నెమ్మదిగా గొణిగినట్లు చెప్పాడు—“ఇవేళ చలిగా వుందని ఒక గళాసు 'కల్లు' తాగాను బాబు. అందరిలా రోజూ తాగను బాబయ్యా. తాగి ఇంటికెడితే నా కూతురు 'లచ్చిమి' ఊరుకోదయ్యా. అందుకని ఇక్కడ కాసేపు కూకుని ఇంటికి పోదామని వచ్చా” అన్నాడు.

సన్నగా చినుకులు మొదలయ్యాయి. వానకి గాలి కూడా తోడైంది. కాంతారావుకి చిరాకెత్తింది. ఆ కోపం, చిరాకుని సింహాచలం మీద చూపాడు.

“ఇదేం నీ బాబుగాడిల్లనుకున్నావా? అడ్డమైన వాళ్ళూ ఇక్కడ చేరతారు. ఏదో వంక చెప్పి ఇక్కడ కూచున్నట్టు కూచోడం, ఆ తర్వాత దొంగతనాలు చేయడం, మా పీకల మీదికి తేవడం. ఇక్కడ కూచోవడానికి వీల్లేదు. నీ ఇంటికి పో” అని కాంతారావు అరిచాడు. కళ్ళెర్ర చేశాడు.

సింహాచలం భయపడిపోయాడు. కాంతారావుని బతిమాలాడాడు. “బాబ్బాబు! నేరకపోయి వచ్చా. ఈ వానలో, గాల్లో ఎలా పోను బాబూ. రవ్వంత ఆగిపోతా బాబూ!”

కాంతారావు లాఠీ వూపాడు. సింహాచలం మీద ఏం కేసు పెడదామా అని ఆలోచించసాగాడు. ఇంతలోఓ మెరుపు మెరిసింది. ఆ మెరుపులో నేలమీద ఏదో వస్తువు తళుక్కున మెరిసింది. అది చూసిన కాంతారావు చటుక్కున వంగుని తీసి చూశాడు. ఎందుకూ పనికిరాని తగరం. 'ఛీ' అంటూ విసుక్కున్నాడు.

అయితే, సింహాచలం మాత్రం ఎందుకో నవ్వుతున్నాడు.

పగలబడి మరీ మరీ నవ్వుతున్నాడు.

వాడు ఎందుకు నవ్వుతున్నాడో అర్థంకాని కాంతారావు—

“ఏవిట్రా” అంటూ గర్జించాడు.

సింహాచలం నేలకేసి చూపించాడు. అక్కడ నేలమీద ఓ క్వార్టర్ బాటిల్ విస్కీ సీసా పడివుంది. అది కాంతారావు వంగున్నప్పుడు చొక్కా జేబులోంచి కిందపడింది. విషయం అర్థమయిన కాంతారావు అవమానంగా ఫీలయ్యాడు. సింహాచలం తనను ఎద్దేవా చేస్తున్నట్టుగా మహా ఇదయిపోయాడు. నవ్వుతున్న సింహాచలంను లాఠీతో కోపంగా, కాళ్ళమీద కొట్టి—

“దొంగనాకొడకా. నన్ను చూసి నవ్వుతావురా. నీకెంత ధైర్యం. పద స్టేషన్‌కు. తాగొచ్చి ఇష్టమొచ్చినట్టు రోడ్డుమీద అందర్నీ తిడతావురా. పైగా దొంగసారా అమ్ముతావురా. ఊ పద. స్టేషన్‌కెళ్ళిన తర్వాత నీ పని చెబుతా” అంటూ సింహాచలాన్ని బరబరా ఈడ్చి లాఠీతో వీపుమీద గట్టిగా ఓ దెబ్బ వేశాడు కాంతారావు.

సింహాచలం “అయ్యా! బాబూ” అన్నా వినిపించుకోకుండా కాంతారావు సింహాచలాన్ని పోలీస్ స్టేషన్‌కు లాక్కెళ్ళాడు.

* * *

ఆ రాత్రి మొదలయిన వర్షం రెండు రోజుల వరకు తెరిపియ్యలేదు. మూడోనాడు ఎర్రగా పొడుచుకొచ్చిన సూర్యుడిని చూడగానే అందరి ముఖాలు వికసించాయి.

సాయంత్రం మూడు గంటలవేళ.

రావులమ్మ లక్ష్మికి జడ వేస్తూ విసుక్కుంది—

“అదేటే! సుబమా అంటూ పెళ్ళి జరుగుతుంటే ఆ ఏడుపు ముఖమేమిటి?”

“అది కాదత్తా మూడు రోజులయింది అయ్య ఎల్లి. ఏడున్నాడో” అంది లక్ష్మి బెంగగా.

రావులమ్మ నవ్వింది “నీదంతా ఇసిత్రవే. పెళ్ళంటే మాటలా. ఏవో కొంటానికి పోయుంటాడు.”

## చెప్పుకోండి చూద్దాం...

విమానం పేరెత్తగానే రైట్ సోదరులు గుర్తువస్తారు కానీ హెలికాప్టర్ మాటేమిటి? 'అంప్‌గేనియో' అనే ఇటాలియన్ ఇంజనీర్ 1930లో హెలికాప్టర్‌ని కనుగొన్నాడు. — 'స్వశ్రీ'

ఆ మాట నిజమే ననిపించింది లక్ష్మికి. "అంతే నంటావా అత్తా!"

"అవునే. పెళ్ళంటే ఎన్ని కుదుర్చుకోవాల. మీ అయ్య నీ పెళ్ళి గొప్పగా చేత్తాడంటా. మీ అయ్య పొద్దుగూకేలోపల రాకపోతే అవ్వడదుగు. పెళ్ళి కూతురివి సక్కగా నవ్వుతూ వుండాల . ఎల్లుం డీపాటికి మా లచ్చి పెళ్ళికూతురవుతుంది!"

లక్ష్మిని ఉల్లాస పరచడానికి పెళ్ళికొడుకు ప్రసాద్ గురించి చెప్పటం మొదలెట్టింది రావులమ్మ. రావులమ్మ అలా చెబుతుంటే లక్ష్మి మనసుని ప్రసాద్ ఆక్రమించుకున్నాడు. సిగ్గుతో ముడుచుకుపోయింది. ముసిముసిగా నవ్వు కుంది.

రావులమ్మ, లక్ష్మికి జడ వేసి కనకాంబరాల చెండు తలలో పెట్టి బుగ్గలు నిమిరి–"అచ్చం లచ్చిందేవిలా వున్నావే" అంది.

"నా పేరు అదేగదా అత్తా" అంటూ నవ్వి లోపల కెళ్ళింది లక్ష్మి.

"ఇదిగో లచ్చి. ఆ కొత్త సీర కట్టుకో. కాసేపట్లో ఆళ్ళొత్తారు" అని లక్ష్మికి చెప్పి, తను జుట్టు ముడి విప్పకుని నూనె రాసుకోసాగింది రావులమ్మ.

ఇంతలో బయట అడుగుల చప్పుడు వినిపిం చింది.

"అయ్యో! ఆళ్ళిప్పుడే వచ్చేసినారు. ఇంకా ఏపనీ కాలా" అనుకుంటూ రావులమ్మ కంగా రుగా లేచి లోపలకు వెళ్ళి లక్ష్మిని తొందరగా చీరకట్టుకోమని చెప్పి బయటకొచ్చింది.

ఎదురుగా పెళ్ళికొడుకు తండ్రి తిరుపతి, ఇంకో ఇద్దరు కనిపించారు.

వాళ్ళను చూసి బల్లవేసి "కూర్చోండి" అంది.

"కూర్చోడానికి రాలేదు" అన్నాడు తిరుపతి నిర్లక్ష్యంగా.

రావులమ్మ ఆశ్చర్యపోయింది.

"ఏంటి తిరుపతీ అట్టాంటావ్?" అంది.

తిరుపతి తన పక్కనున్న వ్యక్తికి ఏదో సంజ్ఞ చేశాడు.

"ఇదిగో పిన్నీ. మేము మీ సంబంధం చేసుకో వటంలా. అది చెప్పడానికే వచ్చాం" ఆ వ్యక్తి.

ఆ మాట విన్న రావులమ్మ,లోపల చీర కట్టు కుని అద్దంలో తన అందాన్ని చూసుకుంటున్న లక్ష్మి వులిక్కి పడ్డారు!

రావులమ్మ తేరుకుని–"ఏరా తిరుపతీ నిజమేవా ఇది?" అనడిగింది.

"ఇన్నాళ్ళూ మీరే మంచి వాళ్ళనుకున్నాం. మీరొట్టి నీతి, జాలి లేని రకమని ఇప్పడే తెలి సింది" అంటూ పళ్ళు కొరికాడు తిరుపతి.

ఆ మాట విని రావులమ్మ తాడెత్తున లేచింది.

"ఏంట్రా కూశావ్. మేము నీతి లేనోళ్ళమా. మాటలు జాగ్రత్తగా రానీరోయ్" అంది కోపంగా.

"సరేనమ్మా. మీరు మంచోళ్ళే. ఒప్పకున్నాం. మరి నీ తమ్ముడు సింహాచలం దొంగతనం, సారా అమ్మడం కేసుల్లో ఇరుక్కుని జైల్లో వున్నాడు. దానికేటంటావ్" వెటకారంగా అన్నాడు తిరుపతి.

ఆ మాటల్ని రావులమ్మ నమ్మలేకపోయింది. తన తమ్ముడేవిటి? దొంగతనం చేయడమేమిటి? డబ్బు లేకపోతే పస్తులన్న వుంటాడుగానీ, ఇంకో ళ్ళని చేయి చాచైనా అడగలేడే. అటువంటి తన తమ్ముడు దొంగతనం చేయడం, దొంగసారా అమ్మడం ఏంటి? అసలటువంటి ఆలోచనే వాడికి రాదు. ఇందులో ఏదో మోసం వుంది. ఎక్కడో ఏదో అన్యాయం జరిగుంటుంది.

"తిరుపతీ నిజమేనా ఇది?" అనుమానంగా అడిగింది.

"ముమ్మాటికీ నిజం. నేనెందుకు అబద్ధం చెబు తాను. అసలు నా ఉద్యోగం ఏమిటి? పోలీసు ఉద్యోగం. సింహాచలానికి శిక్ష పడినప్పడు నేను కోర్టు దగ్గరే వున్నాను. దొంగతనం చేయడమే గాక, దొంగసారా అమ్ముతుండగా కాంతారావు పట్టుకున్నాడని, సింహాచలం ఆడ్ని కొట్టాడు. కొడితే వూరుకుంటారా? కేసు పెట్టారు. ఆరు నెలలు శిక్ష పడింది. ఇదిగో రావులమ్మా! నాకు డబ్బుకన్నా గుణం ముఖ్యం. కట్నం తక్కువైనా లక్ష్మి అందంగా వుంటుందని నా కొడుక్కి చేసుకోవాలనుకున్నాను. కానీ, ఇప్పడు ఇటువంటి దొంగాడి కూతుర్ని నా కోడలుగా చేసుకుంటే అందరూ నా ముఖాన ఉమ్మేస్తారు. అందు లోనూ నా ఉద్యోగమేమిటి? పోలీసు ఉద్యోగం. నీతికీ, న్యాయానికీ మారుపేరు మేము" గర్వంగా మీసాలు తిప్పాడు తిరుపతి.

రావులమ్మకి ఆ మాటలు వినడంతో అంతా చీకటిగా వున్నట్టు అనిపించింది. ఏం చేయాలో తోచలేదు. గబుక్కున కాలబడి తిరుపతి రెండు కాళ్ళు పట్టుకుంది.

"తిరుపతీ! ఈ సంబంధం వొదులుకోకు. లచ్చి తల్లిలేని పిల్ల. పెళ్ళి మద్దెలో ఇలా ఆగిపోతే రేపు దాన్నెవరు చేసుకుంటారు. సిన్నాళ్ళని ఆళ్ళను విడదీసి ఏడిపించకు. నా తమ్ముడు శానా మంచోడు. ఇందులో ఏదో మోసం వుంది. ఎవరో అన్యాయంగా వాడి మీద కేసుపెట్టారు" గుండెలు బాదుకుంటూ ఏడు స్తోంది రావులమ్మ. ఏడుస్తున్న రావులమ్మను తిరుపతి లేవనెత్తి "ఇదిగో చూడు రావులమ్మా! సింహాచలం మంచోడే కావచ్చు. కాని, దానికి సాక్ష్యం ఏది? కోర్టు 'దొంగాడు' అన్నారు. ఇక ఆడు దొంగాడే గదా! దొంగాడి కూతుర్ని నా కొడుక్కి చేసుకోలేను. ఏం చేస్తాం ఆ ఇద్దరికీ రాసిపెట్టి లేదు. వస్తా!"

రావులమ్మ ఎక్కడ తన కాళ్ళకు అడ్డం పడు తుందోనని గబగబా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు తిరుపతి. అతన్ని అనుసరిం చారు ఆ ఇద్దరు కూడా. లోపల్నుంచి అంతా విన్న లక్ష్మి "అత్తా!" అంటూ ఏడుస్తూ వచ్చి రావులమ్మను కౌగలించుకుంది.

కానిస్టేబుల్ కాంతారావు, తిరుపతి ఆడిన నాటకానికి సింహాచలం జైలుకెళ్ళాడని పాపం రావులమ్మకు, లక్ష్మికి తెలీదు. తిరుపతి కట్నానికి ఆశపడి తన కొడుక్కి మరో సంబంధం చూశా డనీ వారికి తెలీదు. ఒకవేళ తెలిసినా వారు చేయగలిగిందేం లేదు!

లక్ష్మి ఏడుస్తూనే వుంది!

రావులమ్మ లక్ష్మిని ఓదారుస్తూనే వుంది.

జైల్లో సింహాచలం రోజులు లెక్కపెడుతూనే వున్నాడు! ●

## గోవిందా వర్సెస్ అజయ్‌దేవగన్



యువహీరోలు గోవిందా – అజయ్ దేవగన్ ఎవరికి వారే గొప్ప అనుకుంటూ ఎదురెదురు పడడా నికి ఇష్టపడడం లేదు. నాకన్నా సీని యర్ కదా.. గోవిందాకు భేషజం ఎక్కువ అంటున్నాడు అజయ్ దేవ గన్. వీరిద్దరూ ఇటీవల ఓ అవార్డుల ఫంక్షన్‌లో కలుసుకోవల్సి వున్నా అజయ్ దేవగాన్ వెళ్ళిన తర్వాతే 'గోవిందా' సభా ప్రాంగణం లోకి అడుగు పెట్టాడు. ఈనాటి ఈ వైర మేనాటిదో...!

– సత్యశ్రీ

## నేనే రౌడీ నెం.1

"సార్! నన్ను రక్షించండి. ఒక సాధువు నన్ను రేప్ చెయ్యడానికి వస్తున్నాడు" పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌తో మొరపె ట్టుకుంది కమల.

"ఆయ్! వాడెవడు, నేనుండగా" అన్నాడు ఇన్‌స్పెక్టర్.